# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 136 మంగళవారం 24-02-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రైమ్ కౌంటర్ News ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జ్‌లు

Contact No: 98497 07349


# రంజాన్ రోజున తెలంగాణ బడ్జెట్..



తెలంగాణ బడ్జెట్ సమావేశాల తేదీలను కేబినెట్ ఖరారు చేసింది. వచ్చే నెల 16 నుంచి 30 వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇక మార్చి 20వ తేదీన రంజాన్ పండగ రోజు బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనున్నారు. ఇక ఇదే మంత్రివర్గ సమావేశాలు పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. హైదరాబాద్ మెట్రో స్వాధీనం, భూముల కేటాయింపు సహా పలు విషయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన తెలంగాణ కేబినెట్ .. పలు ముఖ్యమైన నిర్ణయాలకు ఆమోదం కల్పించింది. ఈ క్రమంలోనే తెలంగాణ బడ్జెట్ సమావేశాల తేదీలను నిర్ణయించింది. మార్చి 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16వ తేదీన గవర్నర్ ప్రసంగం.. మార్చి 17, 18వ తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఇక మార్చి 20వ తేదీన తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టనున్నారు. ఇక మార్చి 19వ తేదీన తెలుగు సంవత్సరాది అయిన ఉగాది పండుగ.. 20వ తేదీన ముస్లిం పండగ రంజాన్ ఉండటం గమనార్హం. అనూహ్యంగా బడ్జెట్ ప్రవేశ పెట్టే రోజు.. రంజాన్ పండగ ఒకేరోజు కావడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. తెలంగాణ కేబినెట్ సమావేశంలో మరిన్ని నిర్ణయాలకు ఆమోదం లభించింది. తాజా నిర్ణయాలతో రాష్ట్ర వైద్య రంగంలో కీలక సంస్కరణలు తీసుకురానున్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పేరును ఇక నుంచి డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మారుస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ నిర్ణయంతోపాటు ఇప్పటివరకు తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను ఇక నుంచి పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించనున్నారు. ఈ నిర్ణయంతో వేలాది మంది వైద్య సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. హైదరాబాద్ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే నిర్ణయించగా.. దానికి సంబంధించి నలుగురు మంత్రులతో కలిసి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి 20 ఎకరాల భూమిని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులకు భూ కేటాయింపులు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) కాలేజీ నిర్మాణానికి 70 ఎకరాల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. మరోవైపు.. టీజీఎస్‌ఆర్టీసీకి ఒలెక్ట్రా అనే సంస్థ 1085 ఎలక్ట్రిక్ బస్సులను అందించనుంది. పీఎం ఈ-డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రిక్ బస్సులను సరఫరా చేయనుంది. దీనికి సంబంధించి తాజాగా టీజీఎస్‌ఆర్టీసీ లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ చేసింది.

# శిశు మృతి దర్యాప్తు...

- శ్రీ మల్లన్న స్వామి దేవాలయ జాతర సందర్భంగా 18-02-2026 న జరిగిన ఘటనలపై నమోదైన కేసులు, శిశు మృతి దర్యాప్తు...
- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపిఎస్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా:-

నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి దేవాలయ జాతర సందర్భంగా 18-02-2026 న జరిగిన ఘటనలపై నమోదైన కేసులు, శిశు మృతి దర్యాప్తు విషయమై జిల్లా పోలీస్ శాఖ క్రింది వివరాలను తెలియజేస్తోంది.

ఘటన వివరణ

18-02-2026 రాత్రి సుమారు 8.30 గంటలకు కుమ్మెర గ్రామానికి చెందిన ఉంద్యాల శ్రీనివాస్ రెడ్డి (42) ఆలయ క్యూ నిర్వహణలో ఉండగా, చిలికేశ్వరం చంద్రకళ ఏ చాకలి కర్రెమ్మ మరియు బౌరమ్మ క్యూ ను దాటేందుకు ప్రయత్నించారని, ప్రశ్నించగా అవమానకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారు. అనంతరం చిలికేశ్వరం గణేష్ బౌరమ్మ మేనల్లుడు శ్రీనివాస్ రెడ్డిపై దూషణలతో కూడిన ఆడియో క్లిప్ గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో ప్రచారం అయినట్లు పేర్కొన్నారు.

తర్వాత గణేష్‌ను ప్రశ్నించిన సమయంలో రాయి తో దాడి చేసి తలకు గాయపరిచినట్లు, గణేష్‌తో పాటు అతని బంధువులు ఆశీర్వాదం, కీర్తి కలిసి శ్రీనివాస్ రెడ్డి మరియు మధ్యవర్తి సంగం విష్ణువర్ధన్ రెడ్డిపై దాడి చేసినట్లు ఆరోపణల మేరకు

జతీ. చీశీ. 53/2026 బ/o 118(1), 352 తీ/ష 3(5) బి ఎన్ ఎస్ కింద నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అదే రోజు రాత్రి సుమారు 9.30 గంటలకు చిలికేశ్వరం గణేష్, శ్రీనివాస్ రెడ్డి మరియు మరికొంతమంది శ్రీను, ఎస్. మధు, సతీష్ రెడ్డి, పవన్, కన్నీ, శ్రీకాంత్ రెడ్డి, నరేష్ తమ కుటుంబ సభ్యులపై దాడి చేసి దూషించారని ఫిర్యాదు చేశారు. మొదట జనరల్ డైరీలో నాన్ కాగ్నిజబుల్‌గా నమోదు చేసి, కోర్టు అనుమతి (ఐఅం.చీశీ. 260/2026, తేదీ 23-02-2026) అనంతరం జతీ. చీశీ. 66/2026 బ/o 115(2), 352 తీ/ష 3(5) దీచీు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

శిశు మృతి

21-02-2026 ఉదయం 6.00 గంటలకు చిలికేశ్వరం మౌనిక గణేష్ భార్య తమ రెండు నెలల పాప స్పందించకుండా ఉండటంతో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనుమానాస్పద మృతిగా జతీ. చీశీ. 60/2026 బ/o 194 బి ఎన్ ఎస్ ఎస్ కింద కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం షార్ట్ ఒపీనియన్ ప్రకారం శరీరంపై ఎటువంటి బాహ్య లేదా అంతర్గత యాంటీమార్టం గాయాలు కనిపించలేదు. తుది మరణ కారణం ఎఫ్ ఎస్ ఎల్ హిస్టోపాథాలజీ నివేదిక అనంతరం వెల్లడించబడుతుంది.

అదనపు ఆరోపణలు ఉ కొత్త కేసు నమోదు

22-02-2026 న మౌనిక అదనపు ప్రకటనలో 18-02-2026 ఘటన సమయంలో శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి తదితరులు గణేష్‌ను ఒక గదిలో బంధించి ఇనుప రాడ్లు, కొబ్బరికాయలతో దాడి చేశారని, ఆ సమయంలో జరిగిన తోపులాటలో సంగం మధు రెడ్డి తన శిశువును తన్నడంతో ఆరోగ్యం క్షీణించి మృతి చెందినట్లు ఆరోపించారు. ఈ మేరకు

జతీ. చీశీ. 61/2026 బ/o 115(2), 109(1), 352, 351(2) తీ/ష 3(5) దీచీు మరియు రాజ/రూ (గ్రూూ) చట్టం సెక్షన్లు 3(1)(తీ), 3(1)(o), 3(2)(అ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



అరెస్టులు ఉ పరారీలో ఉన్న నిందితులు

23-02-2026 న

A1 శ్రీనివాస్ రెడ్డి,

A 2 మధుసూదన్ రెడ్డి,

A 3 శ్రీకాంత్ రెడ్డి

లను అరెస్ట్ చేసి న్యాయస్థానానికి హాజరుపరచగా న్యాయ హిరాసత్‌కు పంపించారు.

మిగతా నిందితులు

A 4 విష్ణువర్ధన్ రెడ్డి,

A 5 కన్నీ రెడ్డి,

A 6 కటికె నరేష్,

A 7 తుకారం రెడ్డి,

A 8 సతీష్ రెడ్డి,

A 9 మాధవ్ రెడ్డి

పరారీలో ఉన్నారు. వీరి పట్టుకోసం ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి.

కుల వివరాలు

ఫిర్యాదుదారు మౌనిక కుల వివరాలు అధికారికంగా నిర్ధారణ కాలేదు. ఈ విషయంలో ఎంఆర్‌ఓ కార్యాలయానికి నివేదన పంపించబడింది. సంబంధిత శాఖ నివేదిక కోసం వేచి చూస్తున్నారు.

ఉన్నతాధికారుల పరిశీలన

జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ మరియు డీఎస్పీ శ్రీనివాస్ కుమ్మెర గ్రామాన్ని సందర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.దర్యాప్తు కొనసాగుతోంది. చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి అని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ పోలీస్ పత్రిక విలేకరులకు సమాచారం అందించారు.

## "కష్టపడటం నీ వంతు.. ఫలితం కాలమే ఇస్తుంది."

మంచి మాట

# రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలలో



- రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలలో పథకాలు సాధించిన పోలీస్ అధికారులను అభినందించిన....
- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్.
- లాన్ టెన్నిస్ టీం ఈవెంట్లో కాంస్య పథకం సాధించిన నాగర్ కర్నూల్ పోలీస్ అధికారులు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా:-

తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలలో నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ అధికారులు జోన్ 7 జోగులాంబ జోన్ తరపున క్రీడల్లో పాల్గొని పథకాలు సాధించారు.

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో జి.ఎం.సి బాలయోగి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. ఈ క్రీడలలో నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన ఆర్ ఐ జగన్,ఆర్ఎస్ఐ శివాజీ, గౌస్ లు.లాన్ టెన్నిస్ నాన్ గెజిటెడ్ పోలీస్ ఆఫీసర్స్ టీం ఈవెంట్ విభాగంలో పాల్గొని మూడవ స్థానంలో నిలిచి కాంస్య పథకాన్ని సాధించారు.ఈ సందర్భంగా పథకాలు సాధించిన ఆర్ ఐ జగన్,ఆర్ఎస్ఐ శివాజీ, గౌస్ లను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందించారు.క్రమశిక్షణతో కూడిన సాధన దృఢ సంకల్పంతో విజయం సాధించారని భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు



జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా:-

జిల్లా ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడం పోలీస్ శాఖ ముఖ్య బాధ్యత అని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులను ఎస్పీ జానకి ఐపిఎస్ స్వయంగా కలుసుకుని వారి సమస్యలను క్షుణ్ణంగా విని స్పందించారు.

ఈ సందర్భంగా మొత్తం 19 ఫిర్యాదులు స్వీకరించగా, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా పరిగణించి సంబంధిత అధికారులకు వెంటనే పంపించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని అంశాలపై ఎస్పీ స్వయంగా సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు పోలీస్ శాఖపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడం అత్యంత ముఖ్యం అని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం లేదా నిర్లక్ష్యం సహించబడదని తెలిపారు. ప్రతి ఫిర్యాదు దారునికి గౌరవప్రదంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం మరియు బాధ్యతాయుత వైఖరి పాటించాలని అధికారులకు సూచించారు.

ప్రజల సమస్యలకు సమయానికి స్పందించడం ద్వారా పోలీస్ శాఖపై విశ్వాసం మరింత బలపడుతుందని, ఫిర్యాదుదారులకు ప్రాధాన్యత ఇవ్వడం తమ విధి మరియు బాధ్యత అని జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్ పేర్కొన్నారు.

## లారీ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం.

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 23 ( జిల్లా బ్యూరో)

లారీ అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఇటీవల గెలుపొందిన ఐదుగురు కౌన్సిలర్లకు సన్మానం నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.లారీ యూనియన్ నాయకుల అభ్యర్థనలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, వాహనదారులు ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. “లారీ డ్రైవర్లు, యజమానులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత మాపై ఉంది” అని పేర్కొన్నారు. గ్రీన్ టాక్స్ ఉ తుక్కు టాక్స్‌పై ఆవేదన. యూనియన్ నాయకులు మాట్లాడుతూ 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు ఎఫ్‌సీ (ఫిట్‌నెస్ సర్టిఫికెట్) కోసం గ్రీన్ టాక్స్, తుక్కు టాక్స్ పేరుతో రూ.25 వేల వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. అయితే పక్క రాష్ట్రాల్లో ఇదే టాక్స్ రూ.1,000 వరకే పరిమితమైందని చెప్పారు. ఈ భారీ వ్యత్యాసం వాహనదారులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశాన్ని సంబంధిత శాఖలతో చర్చించి న్యాయమైన పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. సింగిల్ పర్మిట్‌కు డిమాండ్ అలాగే లారీ యజమానులకు సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని యూనియన్ ప్రతినిధులు కోరారు. పలు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమల్లో ఉండగా, ఇక్కడ మాత్రం అనేక అనుమతులు తీసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీని వల్ల సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని వివరించారు.ఐక్యతతో ముందుకు సాగాలిలారీ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన ఐదుగురు కౌన్సిలర్లను ఎమ్మెల్యే అభినందిస్తూ, యూనియన్ ఐక్యతతో పనిచేస్తే సమస్యల పరిష్కారం సులభమవుతుందని సూచించారు. ప్రభుత్వం ఉ యూనియన్ సమన్వయంతో ముందుకు వెళితే స్థిరమైన పరిష్కారాలు సాధ్యమవుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు 22వ వార్డు కౌన్సిలర్ తుణం కృష్ణ, ప్రధాన కార్యదర్శి 17వ వార్డు కౌన్సిలర్ యలమందల నరసయ్య, వెంకటనారాయణ, రామినేని శ్రీనివాసరావు, ఆవుల రామారావు, గుండపనేని నాగేశ్వరావు, కనగాల నాగేశ్వరరావు, పెద్ది చంద్రమౌళి, కోటయ్య, జానీ బాబా, తోట శీను, దొంగరి శ్రీనివాస్, నరసరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ గారి సహకారం తో విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా.

మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు.




క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 23 ( జిల్లా బ్యూరో )

ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ గారి సహకారం తోవిశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. సోమవారం కోదాడ పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం లో మునిసిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, స్థానిక వార్డు కౌన్సిలర్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు పట్టణ అభివృద్ధి లో భాగ స్వాములు కావాలన్నారు. పట్టణ అభివృద్ధికి కి సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సంఘానికి పేరు తేవాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెల్ల సీతారామయ్య, జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు లు మాట్లాడుతూ మునిసిపల్ పాలక వర్గం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దేవర పల్లి మల్లేశ్వరి, కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి యూనిట్ అధ్యక్షుడు వెనేపల్లి శ్రీని వాస్, రఘు, తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం లో శాంతి సామరస్యాలు, స్నేహ భావాలు

- ధర్మ రక్షణకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహద పడుతాయి.
- దేవాలయాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 23 ( జిల్లా బ్యూరో)

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం లో శాంతి సామరస్యాలు, స్నేహ భావాలు పెంపొందుతాయని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి , మునిసిపల్ ఛైర్మన్ కుసుమ వెంకట్ రత్నం బాబులు అన్నారు. సోమవారం కోదాడ పట్టణ పరిధి లోని శ్రీరంగాపురం లో అభయ ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం లో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ధర్మ రక్షణ కు ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహద పడుతాయన్నారు.

దేవాలయాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆలయాల లకు నిధులు మంజూరు చేసి పునర్ వైభవం తెస్తామన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు.ఆధ్మాత్మిక కార్య క్రమాలకు సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు. అనంతరం అన్న దానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవరం మల్లీశ్వరి వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు నాయకులు ఉన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలుర అన్యువల్ డే ఫేర్వెల్ డే విజయవంతం....

జీవితంలో ఎదగాలంటే గురువుల మాట వింటేనే రేపటి భవిష్యత్తు భావితరాలకు మార్గదర్శం..



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

కల్వకుర్తి పట్టణంలోనే మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకులాలో అన్యువల్ డే ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించుకున్నారు. మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకులం ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి పట్టణంలోని సిఐ నాగార్జున . ప్రత్యేక అధికారి సురేష్ . పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ ... నేటి బాలలే రేపటి పౌరులు. ప్రస్తుతం సమాజంలో యువత పక్కదారి పడుతున్నారు. అలాంటి తరుణంలో గంజాయి గుట్కా డ్రగ్స్ మద్యం సేవించి వాహనం నడపడం సెల్ఫోన్ డ్రైవింగ్ మాదకద్రవ్యాలపై ఆన్లైన్ మోసాలపై ఇటీవల జరుగుతున్న ప్రమాదాల నివారణకు సంబంధించిన నృత్యం డాన్స్ చేయడం నేటి సమాజానికి ఎంతో అవసరం. ఇలాంటివి చేసిన విద్యార్థులను మరియు నేర్పించిన గురువును ఈ సందర్భంగా అభినందించిన ముఖ్య అతిథులు. చదువుతోపాటు క్రీడల్లోనూ సంస్కృత కార్యక్రమాలలోనూ చేయడం సంతోషకరంగా ఉందని సీఐ నాగార్జున ప్రత్యేక అధికారి సురేష్. మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాయ్స్ గురుకులం ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ . స్కూల్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## పట్టణ పారిశుధ్యానికి శ్రీకారం చుట్టిన కోదాడ మున్సిపల్ నూతన పాలకవర్గం.

- కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు ఆధ్వర్యంలో పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభం.
- పారిశుద్ధ్యానికి పట్టణ ప్రజలు సహకరించాలి.
- ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ గారి సహకారంతో పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.
- పలు వార్డుల్లో దోమల నివారణకు చర్యలు ప్రారంభించాం.
- మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 23 ( జిల్లా బ్యూరో )

పారిశుద్ధ్యంలో కోదాడ పట్టణాన్ని అగ్రస్థానంలో నిలుపుతామని కోదాడ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు అన్నారు. ఆదివారం పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో దోమల నివారణకు ట్రాక్టర్ ట్యాంకర్ ల ద్వారా నివారణ మందును పిచికారి చేయించారు. పట్టణ పారిశుధ్యానికి ప్రధాన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి సహకారంతో పట్టణంలో పారిశుద్ధ్యం తో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రధాన సమస్యలు డ్రైనేజీలు సిసి రోడ్లు విద్యుత్తు మంచినీరు దోమల, కుక్కల, కోతుల బెడద నివారణకు చర్యలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు పారిశుద్ధ్యం కి సహకరించాలన్నారు. ఇండ్లలో చెత్తా చెదారం వీధుల్లో వేయకుండా తమ మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ఎక్కడైనా సిబ్బంది గైర్హాజరైతే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. రానున్న వేసవిలో నీటిని ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా. నిధులు మంజూరు చేయిస్తా.

- పట్టణాన్ని అభివృద్ధి చేసుకోండి.
- కోదాడ మున్సిపాలిటీ ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకోవాలి.
- సమన్వయంతో సహకారంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలి.
- కోదాడ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ పదవులకు వన్నె తేవాలి.
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, ఉత్తమ్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 23 ( జిల్లా బ్యూరో )

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం కోదాడ మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని, చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు కలిసికట్టుగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు. సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గా కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ గా దేవరపల్లి మల్లేశ్వరి లు పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారిని అభినందించి మాట్లాడారు. పాలకవర్గ సభ్యుల సమన్వయంతో పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్నారు. పట్టణాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీగా కోదాడలో నిలపాలి అన్నారు. ఆదర్శవంతంగా పనిచేసి కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ పదవులకు వన్నె తేవాలన్నారు. పట్టణ అభివృద్ధిలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.



## ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు.

రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం అండ.
ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేసిన కలెక్టర్.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 23 ( జిల్లా బ్యూరో)

కర్ల రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో చేయూత అందిస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ హామీ ఇచ్చారు. రాజేష్ తల్లి లలితమ్మను కలెక్టర్ కోదాడలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన నియామక పత్రం కూడా సిద్ధమైందని, మరో రెండు మూడు రోజుల్లోనే లలితమ్మకు నియామక పత్రాన్ని కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల బెనిఫిట్స్ ను ఆ కుటుంబానికి వర్తింపజేసి, అన్ని విధాలా అండగా ఉంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, తహసిల్దార్ వాజీద్ అలీ,యాతాకుల రాజన్న మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు,
ఏపూరి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు,
ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ,
కర్ల సుందర బాబు, ములకలపల్లి రవి మాదిగ,
పిడమర్తి చిన్న వెంకట్రావు, లంజపల్లి శ్రీను, ఆకారపు కొండలు, కొండపల్లి సూర్యప్రకాష్, బొడ్డు కుటుంబరావు, సిరి పంగి లింగస్వామి, ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు కర్ల శివ, కర్ల కమల్, తదితరులు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన వారోత్సవాలు.

సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి.
రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పట్ల విద్యార్థులు ఇతరులను చైతన్యవంతం చేయాలి.
జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి.





క్రైమ్ కౌంటర్ న్యూస్, ఫిబ్రవరి 23 ( జిల్లా బ్యూరో)

రోడ్డు ప్రమాదాలు నివారించడం, ప్రమాదాలలో ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక సాయి గౌతమి కళాశాల నందు సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి హాజరై రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం సంభవించడం అంటే ఒక కుటుంబం రోడ్డు పాలవడమని ఇలాంటి సంఘటనలు నిత్యం అనేకం చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే అవగాహన ముందస్తు జాగ్రత్తలే మార్గమని తెలిపారు. విద్యార్థి దశ నుండే సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల విద్యార్థులు అంబాసిడర్స్ గా ఉండి తల్లిదండ్రులను చుట్టుపక్కల ఉన్న ప్రజలను పెద్దవారిని నిరక్షరాశులను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తు చేశారు. పిల్లలు వాహనాలు నడపకూడదని తెలిపారు, తల్లిదండ్రులు పెద్దలు హెల్మెట్ ఉపయోగించేలా వారికి తెలియపరచాలన్నారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేయాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం నందు హాజరైన పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి ప్రమాదాల నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం నందు కళాశాల యాజమాన్యం, రెండవ పట్టణ ఎస్సై శివతేజ, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగు మారి మెరుపు వస్తుందా?



శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి, టాక్సిన్లు, మలినాల్ని బయటకు పంపడానికి నీరు తాగాలి. తగినంత నీరు తాగకపోతే అది మలినాలను బయటకు పంపదు. మీరు డీహైడ్రేషన్ కు గురవుతారు. శరీరంతో పాటు చర్మానికి కూడా నీరు అవసరం. చర్మం డీహైడ్రేషన్‌కి గురైతే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అయితే, కేవలం నీరు తాగడం వల్ల చర్మం రంగు మారి మెరుపు వస్తుందా? దీనిపై డాక్టర్ సూర్య ఎస్ క్లారిటీ ఇచ్చారు. నీరు ఎక్కువగా తాగడం వల్ల చర్మం మెరుగుపడుతుందనేది అందరూ నమ్మే విషయం. శరీరానికి నీరు చాలా అవసరం. కానీ కేవలం నీరు తాగడం వల్ల మాత్రమే మొటిమలు, మచ్చలు లేదా చర్మం రంగు మారిపోవు. చర్మం యొక్క ఆరోగ్యం అనేది మన వంశపారంపర్య లక్షణాలు (జన్యువులు), హార్మోన్లు, ఎండ ప్రభావం, తీసుకునే ఆహారం, చర్మ సంరక్షణ పద్ధతులపై ఆధారపడి ఉంటుందని డాక్టర్ సూర్య ఎస్, కన్సల్టెంట్ (డెర్మటాలజీ, స్పార్ష్ హాస్పిటల్, హెన్నూర్ రోడ్, బెంగళూరు) వివరించారు.




# అహ్మదాబాద్ గ్రౌండ్ భారత్‌కు శాపమా..ఒక అంతుచిక్కని సవాలు

ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా ఖ్యాతి గడించిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం భారత జట్టుకు ఒక అంతుచిక్కని సవాలుగా మారింది. లక్ష మందికి పైగా అభిమానుల సమక్షంలో సొంతగడ్డపై ఆడుతున్నామన్న ఉత్సాహం ఉన్నప్పటికీ, ఈ పిచ్‌పై కీలక సమయాల్లో టీమ్ ఇండియా తడబడుతుండటం గమనార్హం. గత కొన్నేళ్లుగా ఇక్కడ జరిగిన అత్యంత ప్రతిష్టాత్మకమైన మ్యాచ్‌ల్లో భారత్ పరాజయం పాలవ్వడం వెనుక కేవలం ఆటగాళ్ల వైఫల్యమే కాకుండా, స్టేడియం వాతావరణం,పిచ్ స్వభావం కూడా జట్టును ఇబ్బంది పెడుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.




ముఖ్యంగా భారీ అంచనాల మధ్య జరిగే ఫైనల్స్ లేదా నిర్ణయాత్మక పోరాటాల్లో ఈ మైదానం భారత్‌కు ఆశించిన స్థాయిలో కలిసి రావడం లేదు. ఈ స్టేడియంలో భారత క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేని విషాదం 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్. ఆ టోర్నీలో వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచి తిరుగులేని ఫామ్‌లో ఉన్న రోహిత్ సేన, ఫైనల్‌లో మాత్రం ఆస్ట్రేలియా చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసింది.బ్లూ కలర్ జెర్సీ ధరించి లక్షా ముప్పై వేల మంది భారత్‌కు మద్దతు తెలుపుతుంటే, ఆ నిశ్శబ్దాన్ని భరించడం భారత ఆటగాళ్లకు భారంగా మారింది. పిచ్ మందకొడిగా ఉండటం,బ్యాటర్లు పరుగుల కోసం ఇబ్బంది పడటం చివరికి ప్రపంచ కప్‌ను దూరం చేసింది. అంతకుముందు 2021లో ఇక్కడ జరిగిన టీ20 సిరీస్‌లలో కూడా ఇంగ్లండ్‌తో జరిగిన కొన్ని కీలక మ్యాచ్‌ల్లో భారత్ పరాజయాలను నమోదు చేసింది. అలాగే ఐపీఎల్ వంటి భారీ టోర్నీల ఫైనల్స్‌లోనూ ఇదే మైదానం వేదికగా జరిగినప్పుడు కొన్నిసార్లు టాస్ గెలిచిన జట్లకే విజయావకాశాలు మెండుగా ఉండటం, మంచు ప్రభావం ఆటను ప్రభావితం చేయడం వంటి అంశాలు టీమ్ ఇండియాకు ప్రతికూలంగా మారుతున్నాయి. నరేంద్ర మోదీ స్టేడియంలోని ఎరుపు ఇంకా నలుపు మట్టి పిచ్‌లను అర్థం చేసుకోవడంలో బ్యాటర్లు తరచుగా విఫలమవుతున్నారు. ఇక్కడ బౌన్స్ నిలకడగా లేకపోవడం, స్పిన్నర్లకు అనుకూలించే సమయంలో బ్యాటింగ్ చేయడం కష్టతరంగా మారుతోంది. ఆస్ట్రేలియా వంటి జట్లు ఈ పిచ్ పరిస్థితులను చక్కగా అంచనా వేసి మనపై పైచేయి సాధించగలిగాయి. ఒకవైపు ఈ స్టేడియం అత్యాధునిక సౌకర్యాలతో ప్రపంచస్థాయి ప్రమాణాలను కలిగి ఉన్నప్పటికీ, విజయాల పరంగా చూస్తే మాత్రం భారత్‌కు ఇది ఒక 'దురదృష్టకర మైదానం'గా ముద్ర వేయించుకుంటోంది. రాబోయే రోజుల్లో ఈ పిచ్ స్వభావాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, సరైన వ్యూహాలతో బరిలోకి దిగితే తప్ప అహ్మదాబాద్ శాపాన్ని భారత్ అధిగమించడం సాధ్యం కాదు.

# మనమ్మాయిలే "రైజింగ్ స్టార్స్"

బ్యాంకాక్: ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టీ20 టోర్నీని మళ్లీ భారత అమ్మాయిలే దక్కించుకున్నారు.





తేజల్ హసబ్నిస్ (34 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51 నాటౌట్) మెరుపు హాఫ్ సెంచరీకి తోడు లెగ్ స్పిన్నర్ ప్రేమా రావత్ (3/12) తిప్పేసిన వేళ ఆదివారం జరిగిన ఫైనల్లో భారత్ 'ఎ' 46 పరుగులతో బంగ్లాదేశ్ 'ఎ'ను చిత్తు చేసింది. తొలుత భారత్ 'ఎ' 20 ఓవర్లలో 134/7 స్కోరు చేసింది. కెప్టెన్ రాధా యాదవ్ (36), దినేశ్ వ్రింద (19) కీలక ఇన్నింగ్స్ ఆడారు. స్పిన్నర్ ఫహీమా ఖాతూన్ నాలుగు వికెట్లు పడగొట్టింది. ఛేదనలో భారత బౌలర్ల ధాటికి బంగ్లాదేశ్ 'ఎ' 19.1 ఓవర్లలో 88 పరుగులకే కుప్పకూలింది. తనూజా కన్వర్, సోనియా మెంధియా చెరో రెండు వికెట్లు సాధించారు. తేజల్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. 44/4 నుంచి..: టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ ఓ దశలో 44 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో పడింది. ఈ దశలో తేజల్, రాధా యాదవ్ ఐదో వికెట్‌కు 89 పరుగులు జోడించడంతో భారత్ తేరుకుని పోరాడే స్కోరు చేసింది. ఆపై ఛేదనలో భారత బౌలర్ల విజృంభణకు బంగ్లాదేశ్ ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. 2023లో తొలిసారి నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లోనూ బంగ్లాదేశ్‌నే ఓడించిన భారత్ విజేతగా నిలవడం విశేషం.

# భారత్ ఖేల్ ఖతం ... టీమిండియా చెత్త బ్యాటింగ్

**ముఖ్యాంశాలు :**

- అహ్మదాబాద్‌లో భారత జట్టు దారుణ పరాజయం
- టీమిండియా 111 పరుగులకే ఆలౌట్
- 76 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘన విజయం




ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ లో టీమిండియా ఘోర ఓటమిపాలయింది. కీలకమైన సూపర్ 8 మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై భారత్ చిత్తు చిత్తుగా ఓడిపోయింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 111 పరుగులకే ఆలౌట్ అయింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్ ఆరంభంలోనే ఇషాన్, తిలక్, అభిషేక్‌ను కోల్పోయి ఓటమిని ఖరారు చేసుకుంది. గ్రూప్ స్టేజ్‌లో వరుస విజయాలతో దూసుకొచ్చిన భారత్ సూపర్ 8లో దారుణ పరాభవాన్ని మూటగట్టుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై ఘోర ఓటమిపాలయింది. ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, అభిషేక్ శర్మ పెవిలియన్‌కు క్యూ కట్టడంతో టీమిండియా ఓటమి ఖరారయింది. కేవలం 111 పరుగులకే ఆలౌట్ కావడంతో సౌతాఫ్రికా 76 పరుగుల తేడాతో విజయం సాధించింది. కీలకమైన సూపర్ 8 మ్యాచ్‌లో టీమిండియా చేతులెత్తేయడంతో సెమీస్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. భారత్ ఓటమితో ప్రారంభించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు అట్టర్ ఫ్లాప్ అయ్యారు. టాస్ గెలిచిన సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్కరమ్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. డేవిడ్ మిల్లర్, డివాల్డ్ బ్రెవిస్, ట్రిస్టన్ స్టబ్స్ బౌండరీల వర్షం కురిపించడంతో 20 ఓవర్లలో 187/7 పరుగులు చేసింది. భారీ టార్గెట్ ఛేజింగ్‌తో బరిలోకి దిగిన భారత్ తొలి ఓవర్‌లోనే వికెట్ కోల్పోయింది. ప్రతిసారీ అభిషేక్ డకౌట్ అవుతుండగా.. ఈ సారి స్ట్రయికింగ్‌కి వెళ్లిన ఇషాన్ కిషన్ డకౌట్ అయ్యాడు. ఎయిడెన్ మార్కరమ్ బౌలింగ్‌లో ఇషాన్ వికెట్ కోల్పోయాడు. ఆ తర్వాతి ఓవర్‌లోనే తిలక్ వర్మ (1) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. ఫామ్‌లోకి వచ్చాడనుకున్న అభిషేక్ (15) కూడా ఐదో ఓవర్‌లోనే పెవిలియన్ బాట పట్టాడు. పవర్ ప్లేలో టీమిండియా టాప్ ఆర్డర్ మొత్తం కుప్పకూలిపోయింది. 26 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన భారత్ ఆ తర్వాత కూడా పెద్దగా రాణించలేకపోయింది. వాషింగ్టన్ సుందర్ 11 బంతుల్లో 11, కెప్టెన్‌సూర్యకుమార్‌యాదవ్22బంతుల్లో18పరుగులుచేసిఅవుటయ్యారు. దాంతోభారత్9.1ఓవర్లలో51పరుగులకు5వికెట్లుకోల్పోయింది.

51 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన తర్వాత హార్దిక్ పాండ్యా - శివమ్ దూబే మ్యాచ్‌ని కొద్దిసేపు నిలబెట్టారు. ఓటమి ఖరారు అని తెలిసినా రన రేట్‌నుకాపాడుకునే ప్రయత్నం చేశారు. 14వ ఓవర్ తర్వాత భారత్ అటాక్ చేయడం మొదలుపెట్టడం.. మళ్లీ వికెట్లు వరుసగా పడటం మొదలయ్యాయి. హార్దిక్ 17 బంతుల్లో 18 పరుగులు చేసి అవుటవ్వగా.. ఆ తర్వాత బంతికే రింకూ సింగ్ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. అదే ఓవర్‌లో అర్ష్‌దీప్ కూడా వికెట్ కోల్పోయాడు. కేశవ్ మహారాజ్ వేసిన 15వ ఓవర్‌లో భారత్ మూడువికెట్లుకోల్పోయింది.88 పరుగులకే 8 వికెట్లు కోల్పోవడంతో భారత్ వంద పరుగుల లోపే ఆలౌట్ అవుతుందని అనుకున్నారు. కానీ.. శివమ్ దూబే రాణించడంతో వంద పరుగుల మార్క్‌ను భారత్ దాటేసింది. టీమిండియా బ్యాటర్లలో అందరూ విఫలమయినా శివమ్ దూబే మాత్రం 37 బంతుల్లో 42 పరుగులు చేసి ఆఖరి వరకూ పోరాడాడు. కానీ భారత్ 18.5 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో సౌతాఫ్రికా76పరుగులతేడాతోఘనవిజయం సాధించింది.

భారత జట్టు స్కోర్ వివరాలు పరిశీలిస్తే ఇషాన్ కిషన్ 0 (4), అభిషేక్ శర్మ 15 (12), తిలక్ వర్మ 1 (2), సూర్యకుమార్ యాదవ్ 18 (22), వాషింగ్టన్ సుందర్ 18 (22), శివమ్ దూబే 42 (37), హార్దిక్ పాండ్యా 18 (17), రింకూ సింగ్ 0 (2), అర్ష్‌దీప్ సింగ్ 1 (2), వరుణ్ చక్రవర్తి 0 (3) నాటౌట్, బుమ్రా 0 (1). సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సన్ నాలుగు వికెట్లు పడగొట్టగా, కేశవ్ మహారాజ్ మూడు వికెట్లు తీసుకున్నాడు. కార్బిన్ బాష్ రెండు, ఎయిడెన్ మార్కరమ్ ఒక వికెట్ దక్కించుకున్నారు.

# లంకను పడగొట్టారు

## టీ20 వరల్డ్‌కప్ సూపర్-8 మ్యాచ్




పల్లెకెలె: విల్ జాక్స్ (21, 3/22) ఆల్‌రౌండ్ షోతోపాటు పేసర్ జోఫ్రా ఆర్చర్ (2/20) చెలరేగడంతో.. ఓ మాదిరి స్కోరును ఇంగ్లండ్ కాపాడుకొంది. ఫిల్ సాల్ట్ (62) ఒంటరి పోరాటం చేయడంతో.. టీ20 వరల్డ్‌కప్ సూపర్-8లో భాగంగా ఆదివారం జరిగిన గ్రూప్-2 మ్యాచ్‌లో ఇంగ్లండ్ 51 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది. తొలుత ఇంగ్లండ్ 20 ఓవర్లలో 146/9 స్కోరు చేసింది. దునిత్ వెల్లలగే మూడు వికెట్లు పడగొట్టగా.. మధుశంక, తీక్షణ చెరో రెండు వికెట్లు దక్కించుకొన్నారు. ఛేదనలో లంక 16.4 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూలింది. షనక (30) మినహా మిగతా బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. డాసన్, రషీద్ చెరో రెండు వికెట్లు తీశారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా జాక్స్ నిలిచాడు. పెవిలియన్‌కు క్యూ..: ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేశామనే లంక ఆనందం ఎంతోసేపు నిలవలేదు. ఆర్చర్‌తోపాటు ఆఫ్ స్పిన్నర్ జాక్స్ విజృంభించడంతో పవర్‌ప్లే లోపే లంక 34/5తో ఐదు టాపార్డర్ వికెట్లు చేజార్చుకొని పీకల్లోతు కష్టాల్లో పడింది. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ నిస్సాంక (9)ను ఆర్చర్ స్వల్ప స్కోరుకే పెవిలియన్‌కు చేర్చడంతో పతనం ఆరంభమైంది. కుశాల్ మెండిస్ (4), పవన్ (0)ను జాక్స్ ఒకే ఓవర్‌లో వెనక్కిపంపగా.. ఓపెనర్ కమిల్ మిషార (6)ను ఆర్చర్ అవుట్ చేయడంతో లంక ఏమాత్రం కోలుకోలేక పోయింది. కెప్టెన్ షనక కొంతసేపు పోరాడినా.. అతడికి సహకారం అందించే వారే కరువయ్యారు. స్పిన్ దెబ్బకు విలవిల:టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్.. లంక స్పిన్నర్ల ధాటికి విలవిల్లాడింది. ఒకవైపు వికెట్లు టపటపా రాలుతున్నా.. మరో ఎండ్‌లో ఓపెనర్ సాల్ట్ క్రీజులో నిలవడంతో జట్టు పోరాడగలిగే స్కోరు చేసింది. బట్లర్ (7), బెథెల్ (3) సింగిల్ డిజిట్‌కే వెనుదిరగడంతో.. పవర్‌ప్లేలో ఇంగ్లండ్ 37/2 స్కోరు చేసింది. సాల్ట్ మాత్రం వీలుచిక్కినప్పుడల్లా షాట్లు ఆడుతూ స్కోరు బోర్డును నడిపించాడు. బాంటన్ (6) రనౌట్ కాగా.. కెప్టెన్ బ్రూక్ (14)ను వెల్లలగే ఎల్బీగా వెనక్కి పంపాడు. 13వ ఓవర్‌లో హేమంత బౌలింగ్‌లో సింగిల్‌తో సాల్ట్ ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నాడు. కర్రాన్ (11)ను చమీర, సాల్ట్‌ను వెల్లలగే వెనక్కి పంపడంతో ఇంగ్లండ్ 106/6తో కష్టాల్లో పడింది. ఈ దశలో ధాటిగా ఆడిన జాక్స్ టీమ్ స్కోరును 150 మార్క్‌కు చేరువ చేశాడు

సంక్షిప్త స్కోర్లు :

ఇంగ్లండ్: 20 ఓవర్లలో 146/9 (సాల్ట్ 62, జాక్స్ 21; వెల్లలగే 3/26, మధుశంక 2/25). శ్రీలంక: 16.4 ఓవర్లలో 95 ఆలౌట్ (షనక 30; జాక్స్ 3/22, ఆర్చర్ 2/20).




# విరాట్ కోహ్లీ ని మిస్ అవుతున్న టీమిండియా

మనిషి దూరమైనప్పుడే అతని విలువ తెలుస్తుందని అంటారు. ఉన్నన్ని రోజులు, స్ట్రైయిక్ రేట్, స్ట్రైయిక్ రేటు, యాంకర్ రోల్ అంటూ విరాట్ కోహ్లీని విమర్శించిన వాళ్లు, ఇప్పుడు అతనొక్కడూ ఉండి ఉంటే, టీమిండియా ఈజీగా మ్యాచ్ గెలిచేదంటూ కామెంట్లు చేస్తున్నారు. విరాట్ కోహ్లీ వాల్యూ ఏంటో ఇప్పుడు వాళ్లకు తెలిసి వస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నీ తర్వాత టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించాడు విరాట్ కోహ్లీ. ఆ తర్వాత భారత జట్టు, టీ20ల్లో టాప్ క్లాస్ పర్ఫామెన్స్ ఇచ్చింది. ద్వైపాక్షిక సిరీసుల్లో దుమ్ముదులుపుతూ వచ్చింది. కాబట్టి విరాట్ కోహ్లీ లేని లోటు, ఫ్యాన్స్‌కి పెద్దగా తెలియలేదు. అయితే ద్వైపాక్షిక సిరీసుల్లో రోహిత్, సూర్య కూడా అదరగొడతారు, కానీ ఐసీసీ టోర్నీల్లో ఆడితేనే కదా.. వాడు మ్యాచ్ విన్నర్ అయ్యేది! ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నీలో సూపర్ 8 మ్యాచ్‌లో కానీ భారత క్రికెట్ ఫ్యాన్స్‌కి విరాట్ కోహ్లీ విలువ తెలియరాలేదు.

2012 టీ20 వరల్డ్ కప్ నుంచి 2024 టీ20 వరల్డ్ కప్ ఫైనల్ వరకూ ప్రతీ ఐసీసీ టోర్నీల్లో భారత జట్టు బ్యాటింగ్ భారాన్ని మోస్తూ వచ్చాడు విరాట్ కోహ్లీ. 2012 టీ20 వరల్డ్ కపలో 185 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ, 2014 పొట్టి ప్రపంచకప్‌లో 319 పరుగులు చేశాడు. ఒక టీ20 వరల్డ్ కప్ ఎడిషన్‌లో చేసిన అత్యధిక పరుగులు ఇవే. 2016 టీ20 వరల్డ్ కప్‌లో 273 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ, 2022 టీ20 వరల్డ్ కప్‌లో 296 పరుగులు చేశాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఆడిన ఇన్నింగ్స్, టీ20 వరల్డ్ కప్ చరిత్రలో వన్ ఆఫ్ ది బెస్ట్ ఇన్నింగ్స్. 2024 టీ20 వరల్డ్ కప్ టోర్నీలో గ్రూప్ మ్యాచుల్లో విరాట్ కోహ్లీ విఫలమైనా ఫైనల్ మ్యాచ్‌లో 76 పరుగులు చేసి, భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. త్వరగా మూడు, 4 వికెట్లు పడగానే భారత ప్లేయర్లలో కంగారు మొదలవుతుంది. అయితే ఇలాంటి పరిస్థితుల్లోనే విరాట్ కోహ్లీలోని మాస్టర్ క్లాస్ బయటికి వస్తుంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్లతో, లోయర్ ఆర్డర్ బ్యాటర్లతో కలిసి అద్భుత భాగస్వామ్యాలు నెలకొల్పి, భారత జట్టు విజయతీరాలకు చేర్చేవాడు విరాట్ కోహ్లీ.

2013 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో 66 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి భారత జట్టుని 43 పరుగులు చేసి ఆదుకున్నాడు విరాట్ కోహ్లీ. 2022 టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో 31 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి, ఇక టీమిండియా ఓటమి ఖాయమనుకున్న పరిస్థితుల్లో 53 బంతుల్లో 82 పరుగులు చేసి.. టీమిండియాని గెలిపించాడు.

చెపాక్, మీర్‌పూర్, మెల్‌బోర్న్, బర్మింగ్‌హామ్, అహ్మదాబాద్, కోల్‌కత్తా.. వేదిక ఏదైనా విరాట్ కోహ్లీ, ప్రత్యర్థికి అడ్డుగా నిలబడిపోయేవాడు 2014 టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో రోహిత్, రహానే, యువరాజ్, ధోనీ వంటి ప్లేయర్లు 50 స్ట్రైయిక్ రేటుతో పరుగులు చేయడానికి ఇబ్బంది పడ్డారు. ఇదే మ్యాచ్‌లో 58 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 77 పరుగులు చేశాడు విరాట్ కోహ్లీ.

2016 టీ20 వరల్డ్ కప్ సెమీ ఫైనల్‌లో 47 బంతుల్లో 11 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 89 పరుగులు చేశాడు. టీమిండియా గెలిచిన మ్యాచుల్లోనే కాదు, ఓడిన మ్యాచుల్లోనూ చాలా సందర్భాల్లో టాప్ స్కోరర్‌గా ఉండి, భారత జట్టు పరువు కాపాడాడు విరాట్ కోహ్లీ... టీ20ల నుంచి తప్పుకున్న రెండేళ్ల తర్వాత విరాట్ కోహ్లీ విలువ, టీమిండియాకి, టీమిండియా అభిమానులకు తెలిసి వచ్చింది. కొంతమంది విరాట్ కోహ్లీ కంటే ఎక్కువ సిక్సర్లు కొట్టొచ్చు, భారీ షాట్స్ ఆడొచ్చు. కానీ విరాట్ కోహ్లీ చేసేది వేరే ఎవ్వరూ చేయలేరు. టీమ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నప్పుడు భారీ షాట్లు కాదు కావాల్సింది. స్ట్రైయిక్ రొటేట్ చేయాలి, భాగస్వామ్యాలు నిర్మించాలి, చివరి వరకూ క్రీజులో ఉండాలి, మ్యాచ్ గెలిపించాలి. అది విరాట్ కోహ్లీ చేసేవాడు.

అందుకే ఇప్పుడు విరాట్ కోహ్లీని లెజెండరీ క్రికెటర్ అంటున్నాం, +ూూ౦ అంటున్నాం.. విరాట్ కోహ్లీ ఆడిన 125 మ్యాచుల్లో ఇదే చేశాడు. ఐపీఎల్‌లోనే కాదు, టీమిండియాకి చాలా మ్యాచులు గెలిపించాడు. విరాట్ కోహ్లీ నుంచి కుర్రాళ్లు ఈ విషయం నేర్చుకోవాలి.. స్ట్రైయిక్ రేట్ ఎప్పుడూ మ్యాటర్ కాదు, సక్సెస్ మాత్రమే మ్యాటర్..'






# టాక్సిక్'తో రాకింగ్ స్టార్ యశ్ సంచలనం

# లుక్ వైరల్!



'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రంలో యశ్ కొత్త లుక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా విడుదలైన 'టికెట్ టు హెల్' పోస్టర్‌లో ఆయన క్లీన్-షేవ్ అవతార్‌లో కనిపిస్తూ అభిమానులను ఆశ్చర్యపరిచారు. ఇప్పటికే గడ్డం లుక్ 'రాయా' వైరల్ కాగా, ఇప్పుడు వచ్చిన ఈ సెకండ్ లుక్‌తో సినిమాలో డబుల్ రోల్ ఉందా అన్న చర్చలు మొదలయ్యాయి. టీజర్‌కు వచ్చిన భారీ స్పందనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం మార్చి 19న కన్నడ సినీ పరిశ్రమ నుంచి పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన యశ్ నటిస్తున్న భారీ చిత్రం ' టాక్సిక్ : ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు సొంతం చేసుకుంది. స్టైలిష్ మేకింగ్, డార్క్ టోన్, ఇంటెన్స్ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. యశ్‌తో కలిసి ఆమె కథ, రచనలో కూడా భాగమవడం ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిని మరింత పెంచింది. వెంకట్ కె. నారాయణతో కలిసి యశ్ స్వయంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో కూడా విడుదల కానుంది.ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను ఆకాశానికి చేర్చింది. కేవలం ఒక నిమిషం 56 సెకన్ల నిడివి ఉన్న ఈ టీజర్ సోషల్ మీడియాలో సెన్సేషన్‌కి దారి తీసింది. యశ్ చేసిన ట్రాన్స్‌ఫర్మేషన్ అభిమానులను ఆశ్చర్యపరిచింది. యూట్యూబ్‌లో భారత్‌తో పాటు పలు దేశాల్లో ట్రెండ్ అవుతూ ఈ సినిమా గ్లోబల్ రీచ్‌ను నిరూపించింది. తమిళ బెల్ట్‌లో శ్రీలంక, సింగపూర్, మలేషియా దేశాల్లో మిలియన్ల వ్యూస్ సాధించగా, హిందీ బెల్ట్‌లో ఒమాన్, సౌదీ అరేబియా, కువైట్, బ్రహెయిన్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది. టీజర్ విడుదలైన వెంటనే అభిమానులు ఫ్రేమ్ బై ఫ్రేమ్ విశ్లేషణలు చేస్తూ కథపై అనేక థియరీలను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. ఇంతలోనే చిత్ర బృందం మరో సర్‌ప్రైజ్ ఇచ్చింది. తాజాగా విడుదల చేసిన 'టికెట్ టు హెల్' పోస్టర్ సోషల్ మీడియాను మళ్లీ షేక్ చేసింది. ఈ పోస్టర్‌లో యశ్ పూర్తిగా క్లీన్-షేవ్ లుక్‌లో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇందులో ఆయన పోషిస్తున్న మరో పాత్ర 'టికెట్'ను పరిచయం చేశారు. ఇంతకుముందు విడుదలైన గడ్డం లుక్ 'రాయా' ఇప్పటికే వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు వచ్చిన ఈ సెకండ్ లుక్ చూస్తుంటే సినిమాలో యశ్ డబుల్ రోల్‌లో కనిపించే అవకాశాలపై చర్చలు జోరందుకున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, యశ్ తన ఐకానిక్ గడ్డాన్ని తొలగించి పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపించడం అభిమానులకు పెద్ద షాక్‌గా మారింది. లుక్ సాఫ్ట్‌గా కనిపించినా పాత్రలో దాగి ఉన్న మిస్టరీ స్పష్టంగా కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఫ్యాన్ ఆర్ట్స్, రీల్స్, థియరీ పోస్టులతో సోషల్ మీడియా మొత్తం 'టాక్సిక్' మేనియాలో మునిగిపోయింది. మొత్తంగా చూస్తే, స్టైలిష్ మేకింగ్, యశ్ డ్యూయల్ షేడ్స్, గీతూ మోహన్ దాస్ డైరెక్షన్ కలిపి ఈ సినిమాపై అంచనాలను భారీగా పెంచేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మార్చి 19, 2026న థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే సినిమాలో మితిమీరిన హింస, బోల్డ్ సీన్స్ ఎక్కువగా ఉండటంతో ఫ్యామిలీ ప్రేక్షకులు ఈ చిత్రానికి దూరం కావొచ్చన్న టాక్ వినిపిస్తోంది. కన్నడ రాకింగ్ స్టార్ యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రం భారతీయ సినీ పరిశ్రమలో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుంది. కేజీఎఫ్ సిరీస్‌తో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన యశ్, తన తదుపరి ప్రాజెక్ట్ కోసం ఏకంగా రెండేళ్ల సమయం తీసుకోవడం వెనుక ఉన్న బలమైన కారణం ఇప్పుడు విడుదలైన 'టికెట్ టు హెల్' పోస్టర్‌తో అందరికీ అర్థమవుతోంది. ఈ క్రమంలో యశ్ తన ఐకానిక్ గడ్డాన్ని పూర్తిగా తొలగించి క్లీన్-షేవ్ లుక్‌లో దర్శనమివ్వడం ఒక సాహసోపేతమైన మార్పుగా విశ్లేషకులు భావిస్తున్నారు, ఎందుకంటే ఆయన గత ఐదేళ్లుగా అదే ఇమేజ్‌తో పాతుకుపోయారు. కేవీఎన్ ప్రొడక్షన్స్‌తో కలిసి యశ్ స్వయంగా నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తుండటం వల్ల మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా హాలీవుడ్ ప్రమాణాలతో సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన గీతూ మోహన్ దాస్ మేకింగ్ స్టైల్ చాలా డార్క్ అండ్ ఇంటెన్స్‌గా ఉంటుందని, ముఖ్యంగా భూగర్భ ప్రపంచంలోని మాఫియా సామ్రాజ్యాన్ని ఒక ఫెయిరీ టేల్ తరహాలో చెప్పడం ఈ సినిమా ప్రధాన

# మోస్ట్ వైలెంట్‌గా విశ్వక్ సేన్ 'కల్ట్' టీజర్

**మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరోసారి మెగా ఫోన్ పట్టి తనలోని 'కల్ట్' యాంగిల్‌ను బయటకు తీశారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మూడో సినిమా 'చకల్ట్'. తాజాగా టీజర్ విడుదలైంది. ఈ సినిమా వైలెన్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలవబోతోందని టీజర్ స్పష్టం చేస్తోంది. ఇది కేవలం పెద్దలకు మాత్రమే పరిమితమైన కంటెంట్‌తో, అత్యంత హింసాత్మకమైన స్లాషర్ థ్రిల్లర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. క్రూరమైన హత్యలు, రక్తం చిందించే సన్నివేశాలు ఈ టీజర్‌లో చూపించారు. విశ్వక్‌సేన్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'చకల్ట్'. 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' తర్వాత ఆయన డైరెక్ట్ చేసిన మూవీ ఇది. ఇటీవలే 'ఫంకీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విశ్వక్.. ఇప్పుడు 'కల్ట్' మూవీని విడుదలకు సిద్ధం చేస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా టీజర్ ను లాంచ్ చేశారు. రిస్ట్రిక్టెడ్ ఆడియన్స్ కోసం తీసిన రేటెడ్ ఫిలింగా పేర్కొనబడిన 'చకల్ట్' మూవీ టీజర్ మోస్ట్ వైలెంట్ గా ఉంది. యూత్ ని ఆకర్షించే పార్టీ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని రూపొందించినట్లు సిద్ధం చేసినట్లు ఈవీడియోచూస్తే అర్థమవుతోంది. పార్టీలోకి వెళ్లిన వారంతా ఒక గేమ్ లో భాగంగా భయానక రీతిలో చనిపోతుండటం.. అక్కడికి ఎంటర్ అయిన విశ్వక్ సేన్ అంతకంటే వైలెంట్‌గా ప్రవర్తించడం చూపించారు. 'చకల్ట్' మూవీ టీజర్ చూస్తుంటే.. 'హిట్ 3', 'స్క్విడ్ గేమ్స్' లాంటి కొన్ని సినిమాలు, వెబ్ సిరీసులు గుర్తుకు వస్తాయి. అయినప్పటికీ విశ్వక్ సేన్ తన వైలెన్స్‌తో ఆకట్టుకున్నారు. యాక్షన్, బ్లడ్ బాత్ తో కల్ట్ చూపించేందుకు సిద్ధమైనట్లు హింట్ ఇచ్చాడు. ఈ చిత్రానికి డైరెక్టర్ తరుణ్ భాస్కర్ డైలాగ్స్ రాశారు. కేజీఎఫ్, సలార్ సినిమాకి సంగీతం సమకూర్చిన రవి బస్రూర్ మ్యూజిక్ కంపోజ్ చేశారు. అరవింద్ విశ్వనాథన్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. 'చకల్ట్' అనేది భారతదేశపు మొట్టమొదటి స్లాషర్ అని ప్రచారం చేయబడుతోంది. ఈ చిత్రాన్ని కరాటే రాజు, సందీప్ కాకరాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీతో పాటుగా ఇంగ్లీష్, జపనీస్, స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లోనూ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.**




## జోరు పెంచిన చియాన్ విక్రమ్...

## ఒకేసరి నాలుగు సినిమాలు



వరుస ప్రయోగాలతో గుర్తింపు పొందిన చియాన్ విక్రమ్ ఈసారి ఒకేసారి నాలుగు సినిమాలతో రాబోతున్నట్టు ప్రకటించి అభిమానుల్లో ఉత్సాహం రేపారు. తాజాగా సోషల్ మీడియాలో చేసిన పోస్టులో, తనకు ఎంతో నచ్చిన దర్శకులతో నాలుగు విభిన్న కథలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నానని వెల్లడించారు. అయితే ప్రాజెక్టుల వివరాలను మాత్రం సీక్రెట్‌గా ఉంచారు. ఇటీవల వచ్చిన సినిమాలు ఆశించిన స్థాయి విజయాన్ని అందుకోకపోవడంతో, ఈ నాలుగు చిత్రాలతో గట్టి కంబ్యాక్ ఇవ్వాలని విక్రమ్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అధికారిక అప్డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సినీ పరిశ్రమలో పాత్రలో పరకాయ ప్రవేశం చేసే నటుడిగా ప్రత్యేక గుర్తింపు పొందాడు హీరో విక్రమ్ . 1966 ఏప్రిల్ 17న మద్రాసులో జన్మించిన విక్రమ్, కష్టాలను జయించి స్టార్‌డమ్ అందుకున్న అరుదైన నటుల్లో ఒకరు. 1990వ దశకంలో సినీ రంగంలో అడుగుపెట్టిన విక్రమ్‌కు అసలైన బ్రేక్ 1999లో వచ్చిన 'సేతు'తో వచ్చింది. ఈ సినిమా ఆయనకు "చియాన్" అనే బిరుదును తీసుకొచ్చింది. తర్వాత 'శివపుత్రుడు' (పితామగన్), 'అపరిచితుడు', 'సామి', 'ఐ' వంటి చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషిస్తూ నటుడిగా తన పరిధిని చాటుకున్నారు. పాత్ర కోసం శారీరకంగా, మానసికంగా పూర్తిగా మారిపోవడం ఆయన ప్రత్యేకత. గెటప్ మార్పులు, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్స్ విషయంలో ఆయన చూపించే అంకితభావం ప్రేక్షకులను ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తుంది. ఇటీవల విక్రమ్ నటించిన 'తంగలాన్', 'వీర ధీర శూరన్' వంటి చిత్రాలు నటుడిగా మంచి ప్రశంసలు తెచ్చిపెట్టినా, బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన స్థాయి విజయాన్ని అందుకోలేకపోయాయి. ముఖ్యంగా 'తంగలాన్'లో ఆయన చేసిన పాత్రకు విమర్శకుల ప్రశంసలు లభించాయి . దీంతో మళ్లీ విక్రమ్ మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడని సినీ వర్గాలు అభిప్రాయపడ్డాయి . ఈ ఉత్సాహంతోనే విక్రమ్ వరుస ప్రాజెక్టుల్ని లైన్లో పెడుతున్నాడు. తాజాగా సోషల్ మీడియాలో చేసిన పోస్టుతో ఆయన అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేశారు. ' కొన్నిసార్లు నిశ్శబ్దం కూడా ఒక రకమైన సిద్ధతే. ఈ సంవత్సరం నన్ను కదిలించే కథల కోసం ఎదురు చూశాను. నేను ఎంతో గౌరవించే దర్శకులతో నాలుగు విభిన్న చిత్రాలతో రాబోతున్నాను ' అని విక్రమ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ప్రయాణాన్ని అభిమానులతో పంచుకోవాలని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని కూడా చెప్పారు .



# మార్చి , ఏప్రిల్, మేలో.. ఫ్యాన్స్‌కు పండగే!

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రాబోయే మూడు నెలలు అగ్ర హీరోల సందడి నెలకొనబోతోంది. వరుసగా స్టార్ హీరోల పుట్టినరోజులు, పండగలు ఉండటంతో.. తమ ఫేవరేట్ హీరోలు నటిస్తున్న సినిమాల అప్‌డేట్ల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మార్చిలో రామ్ చరణ్.. ఏప్రిల్‌లో అల్లు అర్జున్, అఖిల్.. మేలో ఎన్టీఆర్, మహేష్ బాబు.. వంటి హీరోలు తమ సినిమాల అప్డేట్లు రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమ్మర్ సీజన్ లో రాబోయే స్టార్ హీరోల అప్డేట్లు ఏంటంటే.. టాలీవుడ్ స్టార్ హీరోలంతా ఇప్పుడు ఫుల్ బిజీగా ఉన్నారు. ఒక సినిమా సెట్స్ మీద ఉండగానే ఇంకో ప్రాజెక్ట్ కమిట్ అవుతూ రెస్ట్ లేకుండా గడుపుతున్నారు. సినిమాలను చెప్పిన సమయానికి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారో లేదో తెలియదు కానీ.. వీలైనంత త్వరగా షూటింగులు కంప్లీట్ చేసుకోవాలని ప్లాన్ చేసుకుంటున్నారు. అయితే అప్డేట్స్ కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. ఇలాంటి టైంలో మూడు నెలల గ్యాప్ లో నలుగురు అగ్ర హీరోల సినిమాల అప్డేట్లు రాబోతున్నాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో పెద్ది సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం ఇప్పటికే రిలీజైన చికిరి చికిరి వీడియో సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 30న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు మేకర్స్ ప్రకటించారు. ఈ గ్యాప్ లో సాంగ్స్, టీజర్, ట్రైలర్ రిలీజ్ చెయ్యాల్సి ఉంది. మార్చి 27న చరణ్ బర్త్ డే ఉండటంతో, అదే రోజు మూవీ టీజర్ లాంచ్ చేసే అవకాశం ఉంది. అలానే సుకుమార్, చెర్రీ కాంబోలో తెరకెక్కనున్న '=జ 17' అప్డేట్ కూడా వస్తుందని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మరోవైపు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో 'ూూా 22' సినిమా చేస్తున్నారు. భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఆ పాన్ ఇండియా మూవీ నుంచి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ బయటకు రాలేదు. లాస్ట్ ఇయర్ బన్నీ బర్త్ డేకి అనౌన్స్ మెంట్ వీడియో వదిలారు. ఈ ఏడాది ఏప్రిల్ 8న అల్లు అర్జున్ పుట్టినరోజుని పురస్కరించుకుని టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్ విడుదల చేసే ఛాన్స్ ఉంది. అలానే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో చేయాల్సిన( ూూా 23') సినిమాకి సంబంధించిన ఏదైనా అప్డేట్ వస్తుందని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ (ఎచీ=చీవవక్ర్రీ) అనే వర్కింగ్ టైటిల్ తో పిలుచుకుంటున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలో ఉంది. చాలా కాలంగా సెట్స్ మీద ఉన్న ఈ సినిమా ప్రమోషన్స్ ఇంకా షురూ కాలేదు. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీ టైటిల్ టీజర్ & ఫస్ట్ లుక్ విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం. అలానే కొరటాల శివ దర్శకత్వంలో తారక్ చేయాల్సిన 'దేవర 2' సినిమా గురించి కూడా ఏదైనాకొత్త కబురు వస్తుందని టాక్ వినిపిస్తోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు, ఎస్.ఎస్. రాజమౌళి కాంబోలో వారణాసి అనే గ్లోబ్ ట్రాటింగ్ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇందులో మహేష్ శ్రీరాముడిగా కనిపించనున్నారు. మార్చి 27న శ్రీరామనవమి పండగ సందర్భంగా ఏదైనా పోస్టర్ రిలీజ్ చేస్తారని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. మే 31న నటశేఖర కృష్ణ జయంతి. ఆయన బర్త్ డేకి తన సినిమాల అప్డేట్లు ఇవ్వడం మహేష్ సెంటిమెంట్ గా భావిస్తుంటారు. శ్రీరామనవమికి అప్డేట్ రాకపోతే, మే నెలాఖరున తప్పకుండా అప్డేట్ వస్తుందని టాక్ నడుస్తోంది. అక్కినేని అఖిల్ హీరోగా లెనిన్ అనే చిత్రంలో నటిస్తున్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com